చెస్ పోటీల్లో పాల్గొన్న చిద్విలాసిని (సర్కిల్‌లో)

చెస్ చిచ్చరుపిడుగు చిద్విలాసిని

- ప్రత్యర్థిని చిత్తు చేయడంలో దిట్ట
- ఎక్కడ పోటీ జరిగినా పతకాలు ఆమె సొంతం

తాను సాధించిన పతకాలతో చిద్విలాసిని

మిర్యాలగూడ టౌన్, డిసెంబర్ 17 : చెస్ అంటేనే మైండ్ గేమ్.. ఎత్తుకు పై ఎత్తులు వేసి ప్రత్యర్థిని చిత్తు చేయడం అంటే మాములు విషయం కాదు. అలాంటి ఈ గేమ్‌లో చిచ్చరుపిడుగులా చిద్విలాసిని దూసుకుపోతుంది. చిన్న వయస్సులోనే బోలెడు పతకాలు సాధించింది. ఎక్కడ పోటీలు జరిగినా పతకాలు గెలుస్తూ అందరితో భళా అనిపింకుంటుంది. నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణానికి చెందిన కుమ్మరికుంట్ల సుధాకర్, జానకిల కుమార్తె చిద్విలాసిని(12 ఏండ్లు). చదువులోనే కాకుండా చెస్‌లో కూడా విశేష ప్రతిభ కనబరుస్తూ మన్ననలు పొందుతుంది. చెస్‌లో తన కున్న ఆసక్తిని గమనించిన తండ్రి సుధాకర్ పట్టణానికి చెందిన చెస్ మాస్టర్ కలకుంట్ల వరప్రసాద్ దగ్గర శిక్షణ ఇప్పిస్తున్నారు. శిక్షణలో గురువు వద్ద మెళకువలు పొందిన చిద్విలాసిని గెలుపే లక్ష్యంగా ముందుకు దూసుకెళ్తుంది. మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావుతో చిన్నారి చిద్విలాసిని ప్రశంసలు అందుకున్నది.

సాధించిన పతకాలు:

- 2023 ఫిబ్రవరి లో విజన్ చెస్ అకాడమీ వారు నిర్వహించిన కోదాడ-సూర్యాపేట జిల్లాస్థాయి టోర్నమెంట్‌లో ప్రథమ బహుమతి.
- 2023లో బాణాల వెంకట్‌రెడ్డి స్మారకార్థం నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో ప్రథమ బహుమతి.
- 2023 జూన్‌లో మేకల అభినవ్ జయంతి సందర్భంగా నల్లగొండ జిల్లా స్థాయి పోటీల్లో మొదటి బహుమతి.
- 2022 నవంబర్‌లో యడవెల్లి పుల్లయ్య మెమోరియల్ జిల్లాస్థాయిపోటీల్లో ప్రథమ బహుమతి పోందింది.
- 2022 ఆగస్ట్‌లో అజాదీ కా అమృత్ మహోత్సవ్ సందర్భంగా రాష్ట్రస్థాయి టోర్నమెంట్‌లో 13వ స్థానాన్ని కైవసం చేసుకుంది.

గురుకుల విద్యాలయాల్లో ప్రవేశానికి దరఖాస్తులు

మిర్యాలగూడ రూరల్, డిసెంబర్ 17: తెలంగాణ సాంఘిక సంక్షేమ (బీసీ, ఎస్సీ,ఎస్టీ) గురుకుల విద్యాలయాల్లో 2024-25 విద్యా సంవత్సరంలో 5వ తరగతిలో ప్రవేశానికి అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ఎంఈఓ బాలాజీ నాయక్ తెలిపారు. ఆదివారం మండల వనరుల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2023-24లో 4వ తరగతి చదివిన వారు అర్హులని అన్నారు. ఈ నెల 18 నుంచి జనవరి 6, 2024 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. దరఖాస్తుతో పాటు రూ.100 డీడీ, 4వ తరగతి చదువుతున్నట్లు బోనాఫైడ్ సర్టిఫికెట్ జత పరచాలని కోరారు. దరఖాస్తు చేసుకున్న వారికి ఫిబ్రవరి 11వ తేదీన, ఉదయం 11 గంటలకు ప్రవేశ పరీక్ష ఉంటుందని చెప్పారు.

ఉచిత కోచింగ్‌ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

పెద్దపూర, డిసెంబర్ 17: నాట్కో ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించే గురుకుల ఉచిత కోచింగ్‌ను కృష్ణపెట్టె తండాల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆ ట్రస్ట్ మెంబర్ జీఎల్ఎన్ రావు అన్నారు. ఆదివారం మండలంలోని తంగెళ్లతండాలో 4వ తరగతి చదువుతున్న విద్యార్థులకు బీఎల్ఎన్ రావు ఉచిత కోచింగ్‌తో కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. తండాలో 2023-2024 విద్యా సంవత్సరంలో 4వ తరగతి చదువుతున్న విద్యార్థులకు గురుకుల ప్రవేశాల కోసం నిర్వహించే పరీక్షకు సంబంధించి కోచింగ్ ఇస్తున్నట్లు తెలిపారు. చిన్న, నాగమణి, గణేష్, లక్ష్మణ్, వప్రం, కాశయ్య పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న నాట్కో ట్రస్ట్ సభ్యుడు రావు

ఘనంగా ధనుర్మాస ఉత్సవాలు

మిర్యాలగూడ : వేంకటేశ్వరాలయంలో పూజల్లో పాల్గొన్న భక్తులు

దామరచర్ల: కోదండరామాలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

- వేంకటేశ్వర స్వామి ఆలయంలో మహిళల ప్రత్యేక పూజలు
- విష్ణుసహస్రనామ పారాయణం, కుంకుమార్చనలు

మిర్యాలగూడ, డిసెంబర్ 17: పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో వెలసిన వేంకటేశ్వర స్వామి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆదివారం ఉదయం మహిళా భక్తులు తెల్లవారుజామునే దేవాలయానికి చేరుకోగా వారితో దేవాలయ ప్రధాన పూజారి రాఘవాచార్యులు గోదాదేవి వ్రతాన్ని ప్రారభించారు. మొదటి రోజు తిరుప్పావై ఒకటి, రెండు పారుశాలను పఠించారు. అనంతరం సామూహిక సహస్ర విష్ణునామాలను పారాయణం చేశారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ సూదిని వెంకట్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కన్నెగుండ్ల రంగయ్య, కోశాధికారి కోనేటి శ్రీనివాస్, కార్య నిర్వహణ కార్యదర్శి కాసులు సత్యనారాయణ పాల్గొన్నారు.

అష్టలక్ష్మి మందిరంలో..

మిర్యాలగూడటౌన్ : పట్టణంలోని రైల్వేకాలనీ సాయిదత్త ఆశ్రమంలోని అష్టలక్ష్మి మందిరంలో ఆదివారం ధనుర్మాస ప్రారంభ పూజలను ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున సుప్రభాతంతో ప్రారంభించి తిరుప్పావై ప్రవచనం, అర్చన, ఆరగింపు, తీర్థగోష్ఠి, శ్రీవిష్ణు సహస్ర పారాయణం చేశారు. ఆలయ పూజారి అజయ్ త్రిపాఠి మాట్లాడుతూ నెలరోజుల పాటు జరిగే ధనుర్మాస పూజలకు ఎంతో విశిష్టత ఉందన్నారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్ష, కార్యదర్శులు గుండా శ్రీనివాస్, గుడుగుంట్ల నరేందర్, వీవీఎల్ ప్రతాప్, మట్టయ్య, సోమన్న, జగన్నాథరావు, జానకిరాముడు, వెంకన్న, విక్రమ్, విజయ్‌కుమార్, భవాని, పద్మ, భాగ్యలక్ష్మి, మంజుల, శారద, సుకన్య పాల్గొన్నారు.

వైష్ణవాలయాల్లో..

దామరచర్ల,: మండలంలోని వైష్ణవాలయాల్లో ధనుర్మాస ఉత్సవాలను ఆదివారం ఘనంగా ప్రారంభించారు. దామరచర్ల, వీర్లపాలెం కోదండ రామాలయాల్లో, వాడపల్లి లక్ష్మీనర్సింహాస్వామి ఆలయంల్లో ఉదయం స్వామివార్లకు అభిషేకాలు నిర్వహించి అష్టోత్తర శతనామావలి పూజలు చేశారు. అనంతరం గోదా రంగనాథస్వామివార్లకు తిరుప్పావై పారుశాల పారాయణం, మంగళాశాసనం, సేవాకాలం నిర్వహించారు. స్వామివార్లకు ఆరగింపు, తీర్థప్రసాదాల గోష్ఠిని భక్తులకు అందజేశారు. సాయంత్రం ఆలయాల్లో విష్ణుసహస్రనామ పారాయణం, కుంకుమార్చనలు భక్తులు ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో ఆలయ పూజార్లు మోటుపల్లి పవన్‌కుమారాచార్యులు, నిఖిల్, రామానుజాచార్యులు, భక్తులు సైదిరెడ్డి, రాంప్రసాద్, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

శారదమ్మ మృతి బాధాకరం

- కిషన్‌నాయక్‌ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్

దేవరకొండ రూరల్, డిసెంబర్ 17: బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నేనావత్ కిషన్‌నాయక్ తల్లి నేనావత్ శారదమ్మ మృతి బాధాకరమని మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. విషయం తెలుసుకున్న ఆయన ఆదివారం మండలంలోని గన్యనాయక్‌తండాలోని కిషన్‌నాయక్ ఇంటికెళ్లి శారద మృతదేహానికి పూలమాల నివాళులర్పించారు. అనంతరం కిషన్‌నాయక్‌ను, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు బిల్యానాయక్, మండలాధ్యక్షుడు టీవీఎన్ రెడ్డి, మాజీ ఎంపీపీ గోవింద్, వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ, సర్పంచ్ రేపాని ఇద్దయ్య, జైహింద్‌రెడ్డి పాల్గొన్నారు.

శారదమ్మ మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్

సీతారాముల కల్యాణం జరిపిస్తున్న అర్చకులు

వైభవంగా సీతారాముల కల్యాణం

దేవరకొండ రూరల్, డిసెంబర్ 17: మండలంలోని తుల్చమ్మకుంటలోని పసన్నాంజనేయస్వామి దేవాలయంలో 26వ మండల పూజా కార్యక్రమంలో భబూగంగా ఆదివారం సీతారాముల కల్యాణం వైభవంగా జరిపారు. ఎంపీపీ జాన్‌యాదవ్, హనుమాన్ దీక్షల గురుస్వామి గిరి ఆధ్వర్యంలో ఈ కల్యాణోత్సవం కొనసాగింది. హనుమాన్‌దీక్ష మాలధారులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులు జంటలుగా కూర్చొని కుంకుమార్చన నిర్వహించారు. స్వామివారి భజనలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశబూరు. ఈ సందర్భంగా గురుస్వామి గిరి మాట్లాడుతూ సోమవారం జరిగే మండల పూజా కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

గంగమ్మ ఆలయ నిర్మాణానికి రూ.50 వేలు విరాళం

తిరుమలగిరి(సాగర్), డిసెంబర్ 17: మండలంలోని నేతపురంలో నిర్మిస్తున్న గంగమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి ఆదివారం రూ.50వేలు విరాళాన్ని అందజేశారు. ఆయన వెంట వైస్ ఎంపీపీ దిలీప్‌రెడ్డి, బొలిగోర్ల అంజయ్య, శ్రీను, సైదయ్య, దుర్గారెడ్డి, నయూంపాష ఉన్నారు.

ఆర్థిక సాయం

త్రిపురారం: మండల కేంద్రానికి చెందిన అనుముల శ్రీనివాస్, శివపార్వతి దంపతుల కుమార్తె నవ్య వివాహానికి బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి ఆదివారం రూ.5వేలు ఆర్థికసాయం అందించారు.

ప్రభుత్వం హామీలను చిత్తశుద్ధితో అమలు చేయాలి

- మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

దామరచర్ల, డిసెంబర్ 17: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ప్రజలకిచ్చిన హామీలను చిత్తశుద్ధితో అమలు చేయాలని మాజీ శాసనసభ్యుడు జూలకంటి రంగారెడ్డి అన్నారు. స్థానిక సీపీఎం కార్యాలయంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. శాసనసభ సమావేశాల్లో ప్రజా సమస్యల పరిష్కారానికి రాష్ట్ర సమగ్రాభివృద్ధికి నిర్ణయాలు తీసుకోవాలని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి అఖిలపక్ష సమావేశాలు ఏర్పాటు చేసి అభిప్రాయాలను సేకరించాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సీపీఎం నిరంతర పోరాటాలు చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి వినోద్‌నాయక్, నాయకులు దయానంద్, ఎర్రానాయక్, ఖాజామోహినుద్దీన్, శ్రీహరి, పిచ్చయ్య పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి